<u>**A short report on co-curricular event on the occasion of Dr. Stephen Hawkings Birthday**</u>

The department of Electronics and Communication Engineering, Pragati Engineering College, Surampalem, Kakinada, Andhra Pradesh, India in collaboration with IETE centre Kakinada organized a co-curricular event on the occasion of 80th Birthday of Dr. Stephen Hawkings on 08- 01-2023. In this connection Online Quiz, Essay Writing, and Articulation are conducted. The total number of students registered to these competitions is 219. Among them, 213 members are participated in online quiz, 170 responses for Essay writing and 158 responses for Articulation. The Director from Management, Principal, Head of the department, IETE coordinator from Kakinada centre, Fellow member of IETE, students was participated in Prize distribution ceremony. The Director of the Pragati Engineering college addressed the students on "Research and Novelty in Science".



ప్రగతిలో స్టీఫెన్ హాకింగ్ జయంతి వేడుకలు



**పెద్దాపురం / గండేపల్లి, పెన్ పవర్, జనవరి 7 :** గండేపల్లి మండలం సూరంపాలెం ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్త స్టీఫెన్ హాకింగ్ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ పరుచూరి కృష్ణారావు మాట్లాడుతూ ఖగోళంలో ఎవరూ దృష్టి సారించని అంశాలపై స్టీఫెన్ హాకింగ్ ఎన్నో పరిశోధనలు చేసి భౌతిక శాస్త్రంలో ఎన్నో అద్భుతమైన విజయాలు సాధించారన్నారు. విశ్వంలో మనిషిని పోలిన జీవులు ఉండొచ్చని తెలిపి, దానిని నిరూపించడానికి అలుపెరగని ప్రయత్నాలు చేశారని, తన పరిశోధనల సారాన్ని వివరిస్తూ ఏ బ్రీఫ్ హిస్టరీ ఆఫ్ టైమ్' అనే గ్రంథాన్ని వెలువరించారన్నారు. ప్రపంచంలోని యువ శాస్త్రవేత్తలకు ఇది ఒక గొప్ప దిక్సూచిగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ పోటీలు నిర్వహించి, పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ మేనేజ్ మెంట్ ఎం.వి. హరనాథబాబు, డైరెక్టర్ డాక్టర్ ఎస్. శంభూప్రసాద్, డాక్టర్ జి. రఘురాం, వైస్ ప్రెసిడెంట్ ఎం. సతీష్, ప్రిన్సిపల్ డాక్టర్ కె. సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి. నరేష్, ఇసిఇ విభాగాధిపతి డాక్టర్ ఎస్. కోటేశ్వరి, ఈవెంట్ కోఆర్డినేటర్ డాక్టర్ వి. రాధిక, జి. శివకుమార్, ప్రాజెక్ట్ ఇంజనీర్ భమిడిపాటి శేషగిరిరావు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.